

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

విభజన చట్టం హామీల అమలులో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 10 ఏళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్నా.. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర హక్కులు కాపాడ లేకపోయింది. 31 మంది ఎంపీలు ఉండి కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు చెప్పాలి

- నారా చంద్రబాబునాయుడు


ప్రజల్లో చైతన్యం రగిలిస్తున్నారనే చంద్రబాబుపై అక్రమ కేసులు: అచ్చెన్నాయుడు 2

టీడీపీ సభలకేమో 144 సెక్షన్, వైసీపీ పార్టీ సభలకు రెడ్ కార్పెటా ?: దూండీ రాకేష్ 4

ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్ వాస్తవాలతో టీడీపీ విడుదల చేసిన పుస్తకం 6-12


# చంద్రబాబుపై కక్ష సాధింపు కేసుల్లో నేడు కీలక దినం



- 31 రోజులుగా రాజమండ్రి జైల్లో చంద్రబాబు
- కొనసాగుతున్న నిరసనలు
- చంద్రబాబు బెయిల్, క్వాష్ పిటీషన్లపై తీవ్ర ఉత్కంఠ
- స్కిల్ కేసులో విచారణ ఎప్పుడు మొదలైంది?
- 17 ఏ పోరాటం దేనికోసం?

అమరావతి చైతన్యరథం: రాజకీయ కక్షతో జగన్ రెడ్డి ప్రభుత్వం తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నమోదు చేసిన వివిధ అక్రమ కేసులు సుప్రీం కోర్టు, రాష్ట్ర హైకోర్టు, ఏసీబీ కోర్టులో విచారణ, తీర్పులకు న్యాయమూర్తుల ముందుకు రానున్నాయి.

చంద్రబబు నమోదు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీం కోర్టులో విచారణ నేడు కూడా కొనసాగనుంది. హైకోర్టు లో అంగళ్లు ఘటనలు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుల్లో బెయిల్ పిటీషన్లు, ఫైబర్ నెట్ కేసుల్లో ముందస్తు బెయిల్ పిటిషన్ పై తీర్పు రావాల్సివుంది. ఏసీబీ కోర్టులో స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ పై తీర్పు రానుంది.

### రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ

గత 31 రోజులుగా చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంటున్నారు. అంతకుముందు కొద్ది నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ నవ్యాంధ్రలో నెలకొన్న దారుణ పరిస్థితులపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తుండగా, అది సహించలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కుట్రపూర్వకంగా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబును జైలుకు పంపేందుకు రచన చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగానే కాక, దేశ, విదేశాల్లో భారీ ఎత్తున ప్రజలు ప్రదర్శనలు చేస్తున్నారు.

నెల రోజులుగా చంద్రబాబు జైల్లో నిర్బంధంలో ఉండటంతో.. నేడు వివిధ కోర్టుల్లో జరగనున్న పరిణామాలపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా ఏసీబీ కోర్టులో స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిలు వస్తుందా, రాదా.. న్యాయమూర్తి మరలా ఆయనను సీఐడీ కస్టడీకి అనుమతిస్తారా అన్న విషయంపై తీవ్ర ఆసక్తి నెలకొంది. ఇదే కేసులో పలువురు ఇతర నిందితులకు ఇప్పటికే బెయిల్ లభించి ఉన్నందున చంద్రబాబుకు కూడా నేడు తప్పక బెయిల్ లభిస్తుందని పలువురు విశ్వాసంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి నేడు ఇవ్వనున్న తీర్పు అత్యంత కీలకమైంది.

- మిగతా 2లో..

# ఫైబర్ నెట్‌కు చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.30 కోట్లే

## వందలాది కోట్ల అవినీతికి తావెక్కడ? పయ్యావుల కేశవ్ సవాల్



- ఇంత లాభదాయకమైన ప్రాజెక్ట్ దేశంలోనే లేదు
- రూ.5వేల కోట్ల ప్రాజెక్ట్ ఖర్చును రూ.330 కోట్లకు తగ్గించిన చంద్రబాబు
- రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై కేసు
- ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ వాస్తవాలు తెలుపుతూ పుస్తకం విడుదల

అమరావతి, చైతన్యరథం: ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.30 కోట్ల రూపాయలేనని, దీంట్లో జగన్ రెడ్డి ప్రచారం చేస్తున్నట్లు వందల కోట్ల అవినీతికి తావెక్కడ అని టిడిపి ఎమ్మెల్యే, ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఫైబర్ నెట్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపించగలరా అని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. భారత్ నెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా పేదలను, పల్లెలను డిజిటల్ విప్లవంతో అనుసంధానం చేయడానికి చంద్రబాబు ఎంతో ముందుచూపుతో అతి తక్కువ ఖర్చుతో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చారని

- మిగతా 3లో..

# ఏపీ మద్యం అక్రమాలపై ఈడి,సిబిఐ విచారణ జరపాలి

- జే బ్రాండ్ల మద్యంతో ప్రాణాలు కోల్పోతున్న పేదలు
- మరో పదిహేనేళ్లు ప్రజలతో తాగిస్తామంటూ అప్పులు
- మోడీ డిజిటల్ ఇండియాను కాదని నగదు రూపంలోనే అమ్మకాలు
- మద్యం అక్రమ అమ్మకాల ద్వారా 40 వేల కోట్ల అవినీతి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 4





# కుల గణనపై సిఎం జగన్‌రెడ్డి తీరు బీసీలకు తీరని ద్రోహం

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

అమరావతి, చైతన్యరథం: బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే బీసీల జన గణనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు బీసీలకు తీరని ద్రోహం చేస్తోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే టీడీపీ హయాంలో శాసనసభలో బీసీ జనగణనపై తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని గుర్తుచేశారు. ఇప్పటి వరకు ఆమోదంపై ముఖ్యమంత్రి ఎందుకు శ్రద్ధ పెట్టలేదని ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలు, బీసీ జనగణన గురించి ఎందుకు మాట్లాడటంలేదు? జగన్‌కి బీసీల అభివృద్ధి ఇష్టంలేకే బీసీల జనగణనపై నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. బీహార్ లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం జనగణన మొదలుపెట్టి పూర్తి చేస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అక్రమ కేసులు, వేధింపులతో జగన్మోహన్ రెడ్డి మునిగి తేలుతున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం మహానాడులో కూడా బీసీ జనగణనపై తీర్మానం చేసిందని, బీసీ జనగణనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంటే

- మిగతా 5లో..

# ప్రజల్లో చైతన్యం రగిలిస్తున్నారనే చంద్రబాబుపై అక్రమ కేసులు: అచ్చెన్నాయుడు



అమరావతి చైతన్యరథం: అవినీతి చేశారని చంద్రబాబుపై కేసులు పెట్టలేదని, ఈ విషయం జగన్‌రెడ్డికి కూడా బాగా తెలుసునని టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజలకు ఉపయోగపడే మూడు ముఖ్యమైన అంశాల్లో అనాడు చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వక్రభాష్యాలు చెబుతూ తప్పుడు కేసులు పెట్టారని, ఊహజనిత వాదనలు చేస్తున్నారని అన్నారు. టీడీపి నేతలు పయ్యావుల కేశవ్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, బోండా ఉమామహేశ్వరరావు, అశోక్‌బాబు, పంచుమర్తి అనురాధ, పీతల సుజా తతో కలిసి అచ్చెన్నాయుడు ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌పై వాస్తవాలతో టిడిపి రూపొందించిన పుస్తకాన్ని ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చన్నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని, రాష్ట్రానికి అదాయాన్ని పెంచే అమరావతి రాజధానిని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కలిపేందుకు ఇన్నర్ రింగ్ రోడ్డును ప్రతిపాదించారని, ప్రపంచమే చిన్న విలేజ్‌గా మారిపోతున్న తరుణంలో డిజిటల్ విప్లవం తాలుకూ ఫలాలు పల్లెలకు, గిరిజన గ్రామాలకు, మారుమూల ప్రాంతాలకు అందించేందుకు ఫైబర్‌నెట్ కార్పొరేషనను చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ మూడు అంశాలపై ఊహాజనిత వాదనలు చేస్తూ, అబద్దాలు వల్లివేస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అబద్దపు కేసులు పెట్టిందని చెప్పారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ ఆగడాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ఐదు కోట్ల ఆంధ్రులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని ఎడాపేడా దోచేస్తున్నారని, ప్రజలను నానా ఇబ్బందులు పెదుతున్నారని అన్నారు. ప్రజలకిచ్చే సంక్షేమ పథకాల్లోనూ అవినీతి చేస్తున్నారని చెప్పారు. మద్యం, ఇసుకలో వేల కోట్ల అవినీతి చేశారని చెప్పారు. జగన్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగా కృష్ణా జలాలు సమస్య ఏర్పడి రాయలసీమ, కోస్తా ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఏర్పడిందన్నారు. యువకులకు ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారన్నారు. ఈ పరిస్థితుల అన్నింటిపై చంద్రబాబు ప్రజలల్లో చైతన్యాన్ని రగిలిస్తూ రాష్ట్ర మంతటా ప్రచారం నిర్వహిస్తున్నారని, ఆ సభలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రచారం ఇంతే కొనసాగితే చైతన్యవంతులైన ప్రజలు శ్రీలంకలో మాదరి తన ప్రభుత్వంపై తిరగబడతారని జగన్ రెడ్డికి భయం పట్టుకుందని చెప్పారు. పెద్ద ఎత్తున ప్రజలు ఉద్యమించి తన తాడేపల్లి ప్యాలెస్‌ను ఎక్కడ ముట్టడిస్తారనే భయంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలని అచ్చెన్నాయుడు అన్నారు.

# చంద్రబాబుపై కక్ష సాధింపు కేసుల్లో నేడు కీలక దినం

(మొదటి పేజీ తరువాయి)

నేడు ఇవ్వనున్న తీర్పు అత్యంత కీలకమైంది.

## స్కిల్ డెవలప్ మెంట్ కేసులోని డొల్లతనం

ప్రతిష్ఠాత్మకమైన సాంకేతిక దిగ్గజం సీమెన్స్ కంపెనీ భాగస్వామ్యంతో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు ను చేపట్టి రాష్ట్ర యువతను 2014-19 మధ్య నాలుగేళ్ల పాటు నైపుణ్యతలో దేశంలోనే అగ్రగామిగా చంద్రబాబు నిలపగా.. అది సహించలేని జగన్ రెడ్డి రాజకీయ కుట్రతో సీఐడీని ఉసిగొలిపి అక్రమ కేసు బనాయించాడు. ఈ విషయంలో 9.12.2021న నమోదైన ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరే లేదు. దాదాపు రెండు సంవత్సరాల తరువాత 7.9.2023న చంద్రబాబును 37వ ముద్దాయిగా చేర్చి రెండు రోజుల తరువాత అరెస్టు చేసి అప్పటి నుంచి ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఉంచారు. రెండేళ్లపాటు విచారణ చేసికూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా ఎట్టి సాక్ష్యాధారాలు పొందలేని సీఐడీ.. ఇప్పుడు వాటి కోసమే ఆయనను అరెస్టు చేయాల్సివచ్చిందంటూ నిస్సిగ్గుగా రాజకీయ క్రీడను ఆడుతున్నారు. మొదట మూడు వేల కోట్ల రూపాయల కుంభకోణమని.. తర్వాత 371 కోట్ల రూపాయల దోపిడీ అని అంటూ చివరకు తెదేపాకు విరాళంగా వచ్చిన 27కోట్ల రూపాయలను స్కిల్ కేసుతో ముడిపెట్టి జగన్ రెడ్డి, ఆయన అదుపాజ్ఞలలో నడుచుకుంటున్న సీఐడీ తమ దిగజారుడుతనాన్ని బహిరంగం చేసుకున్నారు.

జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న చంద్రబాబును ఇప్పటికే రెండు రోజుల కస్టడీలోకి తీసుకుని సాధించింది ఏమీ లేకపోయినా మరో ఐదు రోజుల కస్టడీ కావాలని ఏసీబీ కోర్టులో సీఐడీ అభ్యర్థించింది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కింద గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రెండు లక్షలకు పైగా యువతకు ఉన్నతస్థాయి శిక్షణతోపాటు 80 వేలకు పైగా యువతీ యువకులు అకర్షకమైన జీతాలతో ఉద్యోగాలు పొందిన వాస్తవాలను గుర్తించిన ప్రజలు జగన్ రెడ్డి రాజకీయ కక్షపూరిత ధోరణిని అసహ్యించుకుంటున్నారు.

## సుప్రీం కోర్టులో 17ఏ పోరాటం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్ వేసిన చంద్రబాబు ఈ కేసును కొట్టివేయాలంటూ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్ పి)పై గత కొద్ది రోజులుగా జరుగుతున్న విచారణ నేడు కొనసాగనుంది. క్వాష్ పిటిషన్ గా కూడా పిలవబడే ఈ అంశంలో తీవ్రస్థాయి వాదోపవాదాలు సాగుతూ ప్రజల్లో తీవ్ర ఉత్కంఠతను రేపింది. సీఆర్ పీసీ 482 సెక్షన్ కింద చంద్రబాబు ఈ పిటిషన్ వేశారు.

అవినీతి నిరోధక (సవరణ) చట్టం, 2018 ప్రకారం ఒక పబ్లిక్ సర్వెంట్ కు వ్యతిరేకంగా ఈ చట్టం కింద విచారణ చేపట్టే ముందు సదరు ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాల్సివుంటుంది. 2018లో ఈ చట్టంలో పొందుపరచిన సెక్షన్ 17 ఏ మేరకు చంద్రబాబు విషయంలో గవర్నర్ అనుమతి తీసుకోవాల్సివుంది. అయితే చట్టం, నియమ నిబంధనల పట్ల ఏమాత్రం గౌరవంలేని జగన్ రెడ్డి ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది.

ప్రజా ప్రయోజనాల కోసం నీతి, నిజాయితీలతో, నిర్భీతితో నిర్ణయాలు తీసుకునే వైఖరిని ప్రోత్సహించటానికి మోడీ ప్రభుత్వం 2018లో అవినీతి నిరోధక చట్టంలో సెక్షన్ 17ఏని చేర్చింది. రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో గతంలో తీసుకోబడ్డ నిర్ణయాలను వెలికి తీసి సంబంధిత రాజకీయ, అధికార వర్గాలను ఇబ్బందుల నుండి రక్షించే సదుద్దేశంతో 17ఏని రూపొందించటం జరిగింది.

మొదట హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ వేయగా జడ్జి కొట్టివేయడం జరిగింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో సెక్షన్ 17 ఏ కింద చంద్రబాబుకు రక్షణ లభిస్తుందా లేదా అన్న విషయంపై తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో సెక్షన్ 17ఏ రాకముందే అవినీతి జరిగినందున ఈ సెక్షన్ చంద్రబాబుకు అన్వయించదని సీఐడీ వాదించగా.. అక్రమాలు ఎప్పుడు జరిగాయన్నదానితో నిమిత్తం లేకుండా 2018కి ముందు జరిగిన సంఘటనలకు కూడా సెక్షన్ 17ఏ రక్షణ లభిస్తుందని చంద్రబాబు తరపున లాయర్లు గట్టిగా వాదించారు. వారి వాదనలకు మద్దతుగా.. యశ్వంత్ సిన్హా, అర్ణబ్ గోస్వామి, దేవేందర్ పాల్ సింగ్ కేసుల్లో సుప్రీం కోర్టు తీర్పులను ప్రస్తావించారు. ఈ సంవత్సరం జులైలో ఈ సెక్షన్ కింద కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పకు కూడా 17ఏ కింద రక్షణ లభించిందని వారు ఎత్తిచూపారు. దీంతోపాటు 17ఏ నిబంధన కేవలం అవినీతికి సంబంధించిన కేసులకే కాకుండా అన్ని రకాల కేసులకు (సీఆర్ పీసీ, ఐపీసీ) అన్వయిస్తుందని చంద్రబాబు లాయర్లు గట్టిగా వాదించారు.

ప్రజా ప్రయోజనాలకు ఉపకరించే నిర్ణయాలు తీసుకోబడ్డప్పుడే సెక్షన్ 17ఏ ఉపకరిస్తుందని, రికార్డుల తారుమారు, ప్రజాధనం లూటీ జరిగినప్పుడు అది ఉపకరించదని సీఐడీ లాయర్లు వాదించారు. ఇరు పక్షాల వాదనలను విన్న హైకోర్టు జడ్జి సీఐడీకి అనుకూలంగా తీర్పు ఇవ్వటం జరిగింది.

## వివాదాస్పద ప్రస్తావనలు

చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పులో కొన్ని పరస్పర విరుద్ధ ప్రస్తావనలను న్యాయ నిపుణులు ఎత్తిచూపుతున్నారు. కోర్టులో వాదనల సందర్భంగా.. సీఐడీ తరపు న్యాయవాది స్కిల్ డెవలప్ మెంట్ కేసు విచారణ ఇంకా ప్రాథమిక స్థాయిలో ఉందని, ఇంకా లోతైన విచారణ జరగాల్సివున్నందున ఈ కేసును కొట్టివేయటం సరికాదని వాదించగా.. జడ్జి తమ తీర్పులో ఈ కేసులో విచారణ ఆఖరి దశలో ఉన్నందున కేసు కొట్టివేయలేమని వివరించారు.

రిమాండ్ రిపోర్టులో సీఐడీ ప్రస్తావించిన ప్రజాధనం దోపిడి, రికార్డుల తారుమారు, కుట్ర అరోపణలను ఉదహరిస్తూ.. ఈ చర్యలు ముఖ్యమంత్రి అధికార నిర్వహణలో భాగం కావని, కనుక చంద్రబాబుకు 17ఏ అన్వయించదని జడ్జి తీర్పు ఇవ్వటాన్ని కూడా



కొందరు న్యాయ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఈ దశలో కేసు మెరిట్స్‌ని పరిశీలించటం వీలుకాదంటూనే సీఐడీ ఆరోపణల ఆధారంగా క్వాష్ పిటిషన్ ను తిరస్కరించటం ఆ ఆరోపణలను అంగీకరించడం అవుతుందని కొందరు నిపుణుల అభిప్రాయం.

## ఎందుకీ 17ఏ పోరాటం

ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్ వేస్తే చంద్రబాబుకు వెనకాముందైనా తప్పక బెయిల్ లభించే అవకాశం ఉన్నా.. హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో సెక్షన్ 17ఏ ప్రాతిపదికన చంద్రబాబు ఎందుకు పోరాటం చేస్తున్నారని కొందరు ఆరా తీస్తున్నారు. ఇది చంద్రబాబు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, జగన్ రెడ్డి మార్క్ కక్షపూరిత రాజకీయ వేధింపులకు అడ్డుకట్ట వేయటానికే ఆయన ఇంతగా పోరాటం చేస్తున్నారని తెలుగుదేశం సీనియర్ నాయకులు వివరించారు.

17ఏ సెక్షన్ గురించి పూర్తిగా తెలిసికూడా, దాన్ని విస్మరించి గవర్నర్ అనుమతి పొందకుండా కేసు బనాయించి చంద్రబాబును జైలుకి పంపి కేవలం పైశాచిక అనందాన్ని పొందుతున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇప్పటికే పడిపోతున్న రాజకీయ విలువలను ఇంకా భ్రష్టు పట్టించారని.. ఈ వైఖరి కొనసాగితే ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని.. జగన్ రెడ్డి లాంటి వారికి కళ్లెం వేయటానికే చంద్రబాబు దీక్ష బూని ఉన్నత న్యాయస్థానాల్లో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని వారు వివరించారు.

చట్టాల పట్ల ఏమాత్రం గౌరవమున్నా జగన్ రెడ్డి చంద్రబాబుపై కేసులు పెట్టే ముందు గవర్నర్ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపేవారని.. కానీ ఈ కేసులన్నీ తప్పుడు కేసులు కావడంతో గవర్నర్ అనుమతించరనే భయంతోనే అరాచకానికి పాల్పడి చంద్రబాబును కొంతకాలమైనా ఏదో రకంగా జైలుకు పంపాలనే కుట్రతో జగన్ రెడ్డి నీచంగా ప్రవర్తిస్తున్నాడని పార్టీ అగ్ర నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కీలక అంశం

సుప్రీం కోర్టులో 17ఏ పై విచారణ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం ఒక ప్రధాన అంశాన్ని లేవనెత్తింది. ఒక దశలో.. 2018కి ముందే స్కిల్ డెవలప్ మెంట్ కేసులో విచారణ ప్రారంభమైనందున గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని సీఐడీ లాయర్లు కోర్టుకు తెలిపారు. ఈ విషయాన్ని హైకోర్టుకు తెలిపారా.. దీన్ని ధృవీకరిస్తూ ఏమైనా పత్రాలు హైకోర్టుకు ఇచ్చారా.. ఒకవేళ ఇచ్చివుంటే వాటిని సోమవారం లోగా సుప్రీం కోర్టుకు అందజేయాలని బెంచి ఆదేశించింది.

జీఎస్టీ ఎగవేతకు సంబంధించి 2018 మేలో పూణెలోని జీఎస్టీ అధికారులు రాష్ట్ర ఏసీబీ దృష్టికి తీసుకురాగా అప్పుడు విచారణకు ఆదేశించడం జరిగింది. ఆ విచారణ పూర్తయి పన్ను ఎగవేత విషయం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించింది కాదని, స్కిల్ డెవలప్ మెంట్ అక్రమాలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కనుకనే తప్పుడు ఆధారాలతో జగన్ రెడ్డి ప్రభుత్వం కేసు పెట్టిందని.. ఒకవేళ విచారణ పూర్తికాకపోయినా లేక ఆధారాలు దొరికినా ఏసీబీ అదే విచారణను కొనసాగించి ఉండేదని అధికార వర్గాలు తెలిపాయి.

ఈ సందర్భంగా.. విచారణ అంటే ఏమిటి అన్న అంశంపై కొంత చర్చ జరుగుతోంది. ఎఫ్ ఐఆర్ నమోదు చేయటాన్నే విచారణ ప్రారంభానికి ప్రతీకగా తీసుకుంటారా లేక ప్రాథమిక సమాచార సేకరణ ప్రయత్నాన్ని కూడా అలా పరిగణిస్తారా అన్న విషయం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏదేమైనా.. 2018కి ముందే 'విచారణ' ప్రారంభమైందని సుప్రీం కోర్టు ను నమ్మించటం సీఐడీకి కష్టతరమౌతుందని పలువురు న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో.. సుప్రీం కోర్టు చంద్రబాబు క్వాష్ పిటీషన్ పై రేపే తీర్పు ఇచ్చినా.. కొద్ది రోజుల అనంతరం ఇచ్చినా అది చాలా కీలకమౌతుందని.. ఆ తీర్పు జగన్ రెడ్డి లాంటివారి కక్షపూరిత రాజకీయాల కొనసాగింపుకు ఊతమిస్తుందా లేక వాటికి తెర దించుతుందా అని ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

చైతన్యరథం

# ఫైబర్ నెట్‌కు చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.30 కోట్లే

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఫైబర్ నెట్ పై జిఎస్‌టీతో కలుపుకొని కేవలం 330 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా ఇప్పుడు 900 కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని, ఇంత లాభదాయకమైన ప్రాజెక్ట్ దేశంలో ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. దాదాపు 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనాలు ఇవ్వగా తన సృజనాత్మక ఆలోచనలతో చంద్రబాబు 330 కోట్ల రూపాయల ఖర్చుతోనే పూర్తి చేశారని, పక్కా ప్రణాళిక, పర్యవేక్షతో ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారని అన్నారు. కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం అన్నీ అబద్ధాలను చెబుతూ రాజకీయ కక్షతో.. ఎటువంటి అవినీతి జరగని, ఎటువంటి స్కామ్‌కు ఆస్కారం లేని ప్రాజెక్ట్‌లో అక్రమంగా చంద్రబాబుపై కేసు బనాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడుతో పాటు కేశవ్, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, బొండా ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, పంచుమర్తి అనురాధ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై వాస్తవాలను తెలుపుతూ టీడీపీ రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన వాస్తవాలను పయ్యావుల కేశవ్ వివరించారు.



## రూ.5 వేల కోట్ల నుండి రూ. 330 కోట్లకు ప్రాజెక్ట్ ఖర్చు తగ్గింపు

టెక్నాలజీలో శరవేగంగా వస్తున్న మార్పుల్లో భాగంగా డిజిటల్ విప్లవంలో పేదలను, పల్లెలను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో.. వారికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం భారత్ నెట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిందని, ప్రజలకు ఉపయోగపడే అవకా శాలను అందిపుచ్చుకో వడంలో ఎప్పుడూ ముందుండే చంద్రబాబు ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఛాలెంజ్‌గా తీసుకొని రాష్ట్రంలో ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌ను చేపట్టారని కేశవ్ చెప్పారు. సాఫ్ట్‌వేర్ రంగంలో వస్తున్న మార్పులను గమనించి ఏవిధంగా నైతే రాష్ట్రంలో 350 ఇంజనీరింగ్ కాలేజీలను స్థాపించి మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ సంస్థలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చినట్లు డిజిటల్ రంగంలోనూ వస్తున్న విప్లవ ఫలితాలను పేదలకు, పల్లె లకు, మారుమూల ప్రాంతాలకు అందజేయాలనే లక్ష్యం తో రూ.149 రూపాయలకే టీవీ కనెక్షన్, ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాండ్ లైన్ సౌకర్యాన్ని కల్పిస్తూ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌కు చంద్రబాబు రూపకల్పన చేశారని చెప్పారు. అయితే భారత ప్రభుత్వం చెప్పినట్లు భూగర్భంలో ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ వేస్తే దాదాపు 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు వస్తుందని ప్రైజ్‌వాటర్‌కూపర్ కన్సల్టెన్సీ సంస్థ రిపోర్ట్ ఇచ్చిందని, అయితే అంత ఖర్చు కాకుండా తక్కువ ఖర్చులో ఎలా చేయాలో సృజనాత్మక ఆలోచన చేసి విద్యుత్ స్తంభాలపై తీగలు లాగి ప్రాజెక్ట్ ఖర్చును రూ.330 కోట్లకు చంద్రబాబు తగ్గించారని చెప్పారు. చంద్రబాబు అవినీతే చేయదల్చుకుంటే ఐదు వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్ట్ చేసేవారు కదా అని కేశవ్ ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అయితే అదే పని చేస్తుందని, ఎక్కువ ఖర్చుతో ప్రాజెక్ట్ చేపట్టి అవినీతి చేసేవారని, ఆ బుద్ధి వారిదేనని అన్నారు. కానీ నిజాయితీకి నిలువుటద్దమయిన చంద్రబాబు ప్రభుత్వ ఖజానాకు పరిరక్షకుడిలా కేవలం 330 కోట్ల ఖర్చుతోనే ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారని చెప్పారు.

## చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 30 కోట్లు మాత్రమే!

అసలు ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కేవలం రూ.30 కోట్లు మాత్రమేనని కేశవ్ చెప్పారు. మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు 330 కోట్ల రూపాయలు కాగా అందులో జిఎస్టీ పోను అయిన ఖర్చు 280 కోట్ల రూపాయాలు మాత్రమే అన్నారు. ఈ మొత్తంలోనూ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ఖజానా నుండి రూ.30 కోట్లు మాత్రమే విడుదల చేయగా మిగిన మొత్తం ఫైబర్‌నెట్ కార్పొరేషన్ బ్యాంకుల నుండి రుణాలు తీసుకుందని చెప్పారు. కాగా ఈ ప్రాజెక్ట్ అమలు తర్వాత ప్రస్తుత ఆదాయం 900 కోట్ల రూపాయాల వరకు ఉందని అధికార లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. కాగా ఒక అధికారి తనకు తెలిపిన వివరాలు ప్రకారం ప్రస్తుతం దాని ఆదాయం 1400కోట్ల రూపాయలకు పెరిగిందని చెప్పారు. కేవలం 30కోట్ల రూపాయల ఖర్చుతో 900 కోట్ల రూపాయల ఆదాయాన్ని సంపాదిస్తుంటే ఇంతకంటే లాభదాయకమైన సంస్థ దేశంలో వేరేదైనా ఉందా అని ప్రశ్నించారు. ఇటువంటి సంస్థను సృష్టించిన చంద్రబాబు అవినీతి చేశాడనటానికి జగన్‌రెడ్డికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. కేవలం పందమందితోనే చంద్రబాబు ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌ను నడిపించారని, కేవలం 140 రూపాయల ఖర్చుతోనే ఫైబర్ ఆప్టిక్ సేవలను పేదలకు, పల్లెలకు అందించారని చెప్పారు. అటువంటి ఇంత మంచి ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిదంటూ అబద్ధాలు చెప్పడానికి అది నోరా... ఇంకేమన్నా అంటూ ధ్వజమెత్తారు. కానీ ప్రస్తుతం ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌ను జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఆ ప్రాజెక్ట్ కింద తమకు సోషల్ మీడియాలో సేవలందించే వారందరికీ ఉద్యోగాలు ఇచ్చారని, యువతకు ఉద్యోగాలు కల్పించడానికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ ఉద్యోగాలను నోటిఫికేషన్ వేసి అందరికీ అవకాశం ఇవ్వాలని, కేవలం పులివెందుల వారికో, వైసిపి కార్యకర్తలకో ఉద్యోగాలు ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. ఫైబర్‌నెట్ సేవలకు కూడా 350 రూపాయలు వసూలు చేస్తున్నారని చెప్పారు.

## కేసులంటూ పెడితే అధికారులపైనే పెట్టాలి

ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌కు విధానపరమైన నిర్ణయం తీసుకున్నప్పుడు, రూ.30 కోట్ల రూపాయల బడ్జెట్ విడుదల చేసినప్పుడు మాత్రమే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు సంతకం చేశారని, మిగిలిన పనంతా అధికారులే చేశారని కేశవ్ చెప్పారు. ఎంతో పకడ్బందీగా, పక్కా ప్రణాళికతో ప్రాజెక్ట్‌ను అమలు చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌ను ఇన్‌కాప్ సంస్థ చేపట్టగా టెండర్లను పరిశీలించేందుకు ముందుగా టెండర్ ఎవల్యూవేషన్ కమిటీని వేశారని, ఆ తర్వాత ఐదుమంది సీనియర్ ఐఏఎస్ అధికారులతో హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారని, ఈ కమిటీ ఆ టెండర్ ప్రక్రియ అంతా సక్రమంగా జరిగిందా లేదా అని పరిశీలించిందని, ఆ తర్వాత ప్రాజెక్ట్ అమలు కమిటీని వేశారని, ఆ తర్వాత ప్రాజెక్ట్ మానిటరింగ్ కమిటీని కూడా వేసి పకడ్బందీగా ప్రాజెక్ట్ అమలు జరిగేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. మొత్తం ప్రాజెక్ట్‌లో టెండర్లను పిలిచింది, ఖరారు చేసింది, పనులు అప్పజెప్పింది, వాటిని పరిశీలించింది, వాటి అమలును సమీక్షించింది అంతా అధికారులేనని చెప్పారు. ఇందులో చంద్రబాబు పాత్ర ఎక్కడుందని ప్రశ్నించారు. ఒక వేళ కేసులు పెట్టాల్సి వస్తే అధికారులపైనే పెట్టాలని అన్నారు. అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్ చంద్రబాబుకు ప్రాజెక్టులో అవకతవకలు జరిగినట్లు చెప్పారని, కానీ చంద్రబాబు వినిపించుకోలేదని జగన్ రెడ్డి అండ్ కో చెబుతోందని, అజయ్ జైన్ తనకు తప్పు అనిపించిన అనేక విషయాలను తనవద్దకు వచ్చిన ఫైల్ మీదే రాసి పంపిస్తారని, మరి ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఫైల్ మీద ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఆయనపై ఒత్తిడి తెచ్చి, జగన్ రెడ్డి అండ్ కో రాసిచ్చిన స్క్రిప్టును ఆయన చేత చదివించారని తమకు తెలిసిందని, దాన్ని కోర్టులో న్యాయపరంగా ఎలా ఎదుర్కొనాలో తమకు తెలుసునని కేశవ్ అన్నారు.

## అర్థం లేని ఆరోపణలు- వాస్తవాలు

టెరాసాఫ్ట్ సంస్థ తనకున్న అర్హత పత్రాలలో సిగ్నమ్ డిజిటల్ సిస్టమ్ వారి పత్రాన్ని ఫోర్జరీ చేశారని ఆరోపించారని, వాస్తవానికి సిగ్నమ్ సంస్థ యాజమాని గౌరీ శంకర్ ఆ సర్టిఫికేట్‌ను తన స్వంత కంప్యూటర్ నుండి, తన స్వంత మెయిల్ నుండి పంపించారని కేశవ్ చెప్పారు. కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం చూపిన ప్రలోభాలకు లొంగి గౌరీ శంకర్ అబద్ధాలు చెప్పారని తెలిపారు. టెరాసాఫ్ట్ కన్సార్టియంలో ఒక కంపెనీ రిజిష్టర్ కాలేదని ఆరోపించారని, అది చూడాల్సింది టెండర్లను పరిశీలించిన అధికారుల కమిటీలు అని, దానికి చంద్రబాబుకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. టెరాసాఫ్ట్ సంస్థను పౌరసరఫరాల సంస్థ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిందని మరో ఆరోపణ చేశారని, కానీ టెండర్లు పిలిచే సమయానికి టెరాసాఫ్ట్ సంస్థను ఎక్కడా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టలేదన్నారు. టెండర్ సమయాన్ని వారం రోజులు పొడిగించారని మరో ఆరోపణ చేశారని తనకు తెలిసి జగన్ రెడ్డి ప్రభుత్వం పోలవరం టెండర్లను 52 సార్లు సవరించిందని, టెండర్ సమయాన్ని పెంచినంత మాత్రాన అవినీతి జరిగినట్టా అని ప్రశ్నించారు. మొత్తంగా ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లో జగన్ రెడ్డి ప్రభుత్వం కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేకపోయిందని పయ్యావుల కేశవ్ అన్నారు.





ప్రమాణ స్వీకారం

తనని ఎన్నుకున్న ప్రజలమధ్య ప్రమాణ స్వీకారం చేయాలని రాజ్‌భవన్ బయట ప్రమాణ స్వీకారం చేసిన మొదటి ముఖ్యమంత్రి అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



ఉచిత సీటీ స్కాన్

పేద రోగులకు ఆర్థిక భారం తగ్గించేందుకు లక్షలాది మందికి ఉచిత సీటీ స్కాన్ సేవలు అందించారు మన చంద్రన్న

– టి.డి. జనార్ధన్

రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

225 99%హామీల అమలు అంటే ఇదేనా?




నేడు

పొలాలకు సాగునీరు, ప్రజలకు రక్షిత నీరు అందించే ఉద్దేశ్యమే లేదు. టీడీపీ హయాంలో పూర్తయిన పథకాలను కూడా నిలిపేశారు.

జలయజ్ఞం పూర్తి చేస్తానని మోసం చేసిన రైతు ద్రోహి జగన్

# టీడీపీ సభలకేమో 144 సెక్షన్, వైసీపీ పార్టీ సభలకు రెడ్ కార్పెటా?..

## ఇదేం న్యాయం జగన్ రెడ్డి అంటూ దూండి రాకేశ్ సూటిగా ప్రశ్నించారు.

అమరావతి చైతన్యరథం: మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్ మాట్లాడుతూ..."పోలీసులు శాంతిభద్రతలను గాలి కొదిలేశారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులను అడ్డుకో వడమే పనిగా పెట్టుకున్నారు. టీడీపీ సభలకేమో 144 సెక్షన్ 30 యాక్ట్ విధిస్తున్నారు. వైసీపీకి ఇవేమీ వర్తించడంలేదు. ప్రతిపక్షాల్ని ఇబ్బంది పెట్టడమే పోలీసు శాఖ ఏకైక కర్తవ్యంగా మారింది. వైసీపీ కుట్రలో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నాలుగున్న రేళ్ల నుంచి 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. వైసీపీ సభలకు ఎక్కడా అడ్డుకోరు, టీడీపీ సభలను అడ్డుకుం టారు.. ఇదెక్కడి న్యాయం? విజయవాడలో సోమ వారం వైసీపీవారు నిర్వహించనున్న సభకు పోలీసులు ఎలా అనుమతించారు? వైసీపీ సభకు దాదాపు 8,500 కార్యకర్తలు హాజరవుతున్నారు. వారి వద్ద ఆధార్ కార్డులు తీసుకున్నారా? వైసీపీ ఎందుకు పక్షపాత వైఖరి అవలంబిస్తోంది? అనవసరంగా, అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేశారు. టీడీపీ నిర్వహించే కార్యక్రమాలకు ఇన్ని రోజుల్లో ఒక్క పర్మిషన్ ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా? కనీసం పోలీసు స్టేషన్ లో అప్లికేషన్ తీసుకునే పరిస్థితి కూడా లేదు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం హోదాలో మనవాహారం, కాగడాల ప్రదర్శన చేద్దామని విజయవాడ పోలీసు స్టేషన్ కు వెళ్ళి అనుమతి కోసం దరఖాస్తు ఇస్తే తీసుకోలేదు. ఎస్ హెచ్ ఓకి ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఇది ఇవ్వాల్సింది మా వద్ద కాదండి అన్నారు. పై అధికారులకు అప్లై చేయాలన్నారు. ఎక్కడా అన్సర్ లేదు. చివరకు మెయిల్ పంపబోతే మెయిల్ డిక్లైన్. ఏపీలో తెలుగుదేశం పార్టీ మేం కార్యక్రమం చేసు కుంటాం అనుమతి ఇవ్వండని అడిగేందుకు కూడా మాకు అర్హత లేదా? రెండు సార్లు రిజిష్టర్ పోస్టు చేస్తే అప్పుడు తీసుకున్నారు. అయినా సమాధానం లేదు. నేరుగా హైకోర్టులో రిట్ పిటిషన్ వేశాను. వీరి విధానంపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తే 26341/2023 నెంబర్ బెంచ్ తీసుకుంది. వారం రోజుల నుండి అనుమతి కోసం తిరిగితే తీరిక దొరకలేదన్నారు. కోర్టులో వేస్తేనేమో.. శనివారం కోర్టుకు వెళ్లాల్సి వస్తుందని ఎస్ హెచ్ ఓ అధికారి ఇంతమందికి పర్మిషన్ ఇవ్వలేము, ఏ టీడీపీ వారు మానవాహారం, కాగడాల ప్రదర్శనకు వచ్చే వాహనాల నెంబర్లు, వచ్చిన వారు ఏ టైం వరకు ఉంటారు? ఇలా సవాలక్ష ప్రశ్నలు వేశారు. అనంతరం రాత్రి 11కు నాకొక నోటీసు ఇచ్చి ఉదయం 9 కల్లా వివరాలు సబ్‌మిట్ చేయమనడం అన్యాయం. ఇది సాధ్యమా? 144 సెక్షన్లు పెట్టి టీడీపీ నాయకులను వేధిస్తున్నారు. టీడీపీ కార్యకర్తలను రోడ్ మీదికి రానివ్వడంలేదు. వారి ఆధార్ నెంబర్లు కావాలట.. ఏ వాహనంలో ఎంతమంది వచ్చారో వివరాలు కావాలట? నచ్చిన అంకెతో పర్మిషన్ ఇచ్చినా ఏం లాభం? ఈ ప్రభుత్వానికి, పోలీసులకు ఒక్క తెలుగుదేశం పార్టీవారు నిర్వహించే కార్యక్రమానికే 144 సెక్షన్ 30 యాక్ట్ గుర్తుకొస్తుందా? లేళ్ల అప్పిరెడ్డి జన్మదినాన్ని గుంటూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అప్పుడు 144 సెక్షన్ లేదా? పెద్ద పెద్ద కేక్ లు కట్ చేయడం, ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈనెల 9వ తేదిన విజయవాడలో వైసీపీ శ్రేణులతో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 8,223 మంది హాజరు అవుతారని పార్టీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. దీనికి యాక్టు వర్తించదా? టీడీపీవారికి అనేక ఆంక్షలు పెడ్తున్నారు. హాజరయ్యే వైసీపీ నాయకుల అధార్ కార్డుల నెంబర్లు తీసుకున్నారా?. వారి వాహనాలను సభకు పర్మిషన్ ఇస్తున్నప్పుడు టీడీపీ నిర్వహించే మీటింగ్, ర్యాలీలకు ఎందకు పర్మిషన్ ఇస్తున్నారు?. టీడీపీ ర్యాలీలకు రోడ్డు మీద లారీలు అడ్డు పెట్టడం చేస్తున్నారు. డిపార్టు మెంటువారు జనాన్ని అపే అధికారం లేదు. హౌస్ అరెస్టులు చేసే ముందు నోటీసులు ఇవ్వాలి. టీడీపీ నాయకులను రోడ్డుపైకి రాకుండా చేయడం అన్యాయం. టీడీపీ చేసే ర్యాలీలకు ఆటోలు, లారీలు అడ్డు పెడుతున్నారు. వైసీపీ వారు ఏ రూట్లో వస్తున్నారో వివరాలు ఇచ్చారా. ఈ విషయాలను కోర్టులో సవాల్ చేస్తాం. పోలీసులు డ్యూటీ మరచి జనాల్ని ఆపడం చేస్తున్నారు. ఎదురుతిరిగినవారిని రోడ్లపైకి ఈడ్చుకె ళతారు. గుంటూరు ర్యాలీకి పర్మిషన్ ఇవ్వకపోవడంతో గౌరవం పోయింది. వైసీకీ ఒక రూలు, టీడీపీకి ఒక రూలా? మేమూ ఆంధ్రప్రదేశ్ పౌరులమే. మాకు సమాధానం చెప్పాలి. ప్రజలు అన్నీ చూస్తున్నారు, గమనిస్తున్నారు. సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారు. వైసీపీకి వారి పట్ల నమ్మకం లేదు. అంగన్ వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, అగ్రీ గోల్డ్ వారు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తే ఆపుతున్నారు. జనసేన అధినాయకుడిని కూడా ఆపడానికి ప్రయత్నించారు. దాటి వస్తే కేసులు పెడుతున్నారు. మేం నిర్వహించే నిరసన కార్యక్ర మాలకు అనుమతులు ఇస్తే ఏ గొడవ ఉండదుకదా? టీడీపీ కార్యక్రమాలకు ఏ రోజైనా మీరు పర్మిషన్ ఇచ్చిన దాఖలాలున్నాయా? ప్రజా సంఘా లకు, ప్రజలను అడ్డుకోవడం అన్యాయం.ఇలా చేస్తే కుదరదు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి హక్కు ఉంది. ఐపీసీల ద్వారా టీడీపీవారిపై నమోదు చేస్తున్న కేసులపై టీడీపీ నాయకులు భయపడరు. మేం తలపెట్టిన కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకెళ్తాం. పోలీసువారు వారికి ఇష్టమొచ్చినట్లు చేస్తే తక్షణమే చర్యలకు డిమాండ్ చేస్తూ మేము కోర్టులకు వెళ్తాం.. కోర్టులో మీ సంగతి తేలుస్తాం" అని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండి రాకేశ్ హెచ్చరించారు.



## ఏపీ మద్యం అక్రమాలపై ఈడి, సిబిఐ విచారణ జరపాలి: సోమిరెడ్డి

అమరావతి చైతన్యరథం: ఏపీలో జరగుతున్న మద్యం క్రయ, విక్రయాల అక్రమాలపై ఈడి,సిబిఐ విచారణ జరపాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం నాసిరకం మద్యాన్ని అత్యధిక రేట్లకు అమ్ముతూ పేద ప్రజల జేబుకు చిల్లు వేయడమే కాక వారి ప్రాణాలను హరిస్తోందని మండిపడ్డారు. జగన్ రెడ్డి అమ్ముతున్న నాసిరకం మద్యం తాగి వేలాది మంది చనిపోతున్నారని చెప్పారు. ప్రతిరోజూ ఆసుపత్రుల నుండి తమకు సమాచారం వస్తోందని, నాసిరకం మద్యం తాగి చాలా మంది చనిపోతున్నట్లు అసుపత్రి వర్గాలు తెలుపుతున్నాయన్నారు. వీరంతా కూడా పేదలే అని, పేదల ప్రాణాలను హరించి డబ్బంతా మూటగట్టుకొని ఏం చేసుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల మరణాలు బయటకు రాకుండా జగన్ ప్రభుత్వం మసిమూసి మారేడు కాయ చేస్తోందని, వాలంటీర్లు మద్యం తాగి చనిపోయిన కుటుంబాల వద్దకు వచ్చి మీకు లక్ష రూపాయలు వస్తాయని, మద్యం తాగి చనిపోయారని చెబితే ఆ డబ్బులు రావని బెదిరిస్తున్నారని తెలిపారు. దీంతో గుండె జబ్బులతో చనిపోయినట్లు బాధిత కుటుంబాలు చెబుతున్నాయని వెల్లడించారు. తెలంగాణలో, కర్నాటకలో, ఢిల్లీలో మాదిరి ఏపీలో తమకు ఇష్టమొచ్చిన నాణ్యత గల మద్యాన్ని కొనుగోలు చేసే అవకాశం ప్రజలకు లేకుండా పోయిందన్నారు. జగన్ రెడ్డి మందిమాదగుల కంపెనీల నుండే మద్యాన్ని కొనుగోలు చేస్తున్నారని, మొత్తం అమ్మకాల్లో నాలుగు బ్రాండ్లు మాత్రమే అత్యధికంగా అమ్ముడువుతున్నాయని, ఇవి పూర్తిగా నాసిరకం అని, వీటిని తాగిన పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కేవలం 15 రూపాయలకు మద్యాన్ని కొని 150 నుండి మూడు వందల రూపాయలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ 15 రూపాయల్లోనూ ఐదు రూపాయలు జగన్‌రెడ్డికి కమీషన్ కింద వస్తుందని, ఐదు రూపాయలు తయారీదారుకు లాభం కింద వెళ్తుందని, మిగిలిన ఐదు రూపాయలతోనే మద్యాన్ని తయారు చేస్తున్నారని, ఈ ఐదు రూపాయలతో నాణ్యత గల మద్యం ఎలా వస్తుందని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం చేస్తామని ఎన్నికల్లో హామీలిచ్చి ప్రస్తుతం ఊరూరా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని చెప్పారు. బెల్ట్ షాపు లేని పది ఊళ్ల నయినా చూపించాలని సోమిరెడ్డి ఛాలెంజ్ విసిరారు. రాష్ట్రంలో అమ్ముతున్న మద్యం నాసిరకంగా ఉందని, ప్రజల ప్రాణాలు కోల్పోతారని చెన్నై కేంద్రంగా గల ప్రముఖ లాబోరేటరి ఎస్‌జిఎస్ నివేదిక ఇచ్చిందని, ఇప్పటికైనా ఈడి, సిబిఐ ఈ మద్యం అక్రమాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏడాదికి 35 వేల కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరుగుతుండగా అందులో ఏడు వేల కోట్ల రూపాయల లెక్కలు తేలడం లేదని, ఈ విధంగా నాలుగేళ్లలో 28 వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని చెప్పారు. వీటికి తోడు కమీషన్ల రూపంలో మరో 12 వేల కోట్ల రూపాయలు చేరాయని, మొత్తంగా మద్యం అమ్మకాల్లో 40 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పారు. ఇది చాలదన్నట్లు మద్యం అమ్మకాల ఆదాయాన్ని హామీగా పెట్టి 50 వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని, మరో 15 ఏళ్ల పాటు కూడా రాష్ట్ర ప్రజల చేత తాగిస్తామని చెప్పి అప్పులు చేశారని, ఇందుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం సిగ్గుపడాలని అన్నారు. మద్యం అమ్మకాలను పూర్తిగా నగదు రూపంలోనే చేస్తున్నారని, ఇదో పెద్ద కుంభకోణమని చెప్పారు. ఒకవైపు ప్రధాని మోడీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్ అంటున్నారని చెప్పారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తూ జగన్న ఆరోగ్య సురక్ష ఇస్తానంటూ ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న ఈ ప్రచారం కారణంగా పని ఒత్తిడికి గురై తాడేపల్లిలో ఒకరు, చిత్తూరు జిల్లాలో ఒకరు ఆశా వర్కర్లు మృతి చెందారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా అటక ఎక్కించారని చెప్పారు. గతంలో ఆరోగ్య శ్రీ పథకం కింద సేవలు అందించిన నెల్లూరులోని ప్రముఖ అసుపత్రులు జగన్ రెడ్డి ప్రభుత్వ వైఖరితో సేవలు ఇవ్వడం మానేశాయని చెప్పారు. ఏపీ మద్యం విధానంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి వైఖరిని స్వాగతిస్తున్నామని, అయితే ఆమె కేంద్రంలోని ప్రభుత్వాన్ని ఒప్పించి ఏపీలోని అక్రమ మద్యం విక్రయాలపై తమ ప్రతాపాన్ని చూపాలని కోరారు. ఢిల్లీలో మద్యం కేసులో ఈడి, సిబిఐ విచారణ చేసినట్లు ఏపీలోని అక్రమాలపై కూడా విచారణ చేపట్టాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు.

## చంద్రబాబుకు మరక అంటించడం జగన్ తరం కాదు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట చైతన్యరథం: సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏరోజు చంద్రబాబుకు అవినీతి మరక అంటలేదని.. అయనకి మరక అంటించడం జగన్ తరం కూడా కాదని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. 26 రోజులుగా సాగుతున్న అలుపెరగని ఉద్యమాలే చంద్రబాబు అంటే ఏమిటో చెబుతున్నాయని వ్యాఖ్యానించారు. నైపుణ్యాభివృద్ధి కేసు పేరుతో చంద్రబాబుపై బురద జల్లడానికి జగన్ ముఠా ఎంత అబద్ధాల దాడి చేస్తున్నా ఈరోజు రాష్ట్రంలో నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరని ప్రత్తిపాటి వెల్లడించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు, తన చేతగాని తనాన్ని అక్రమ కేసులు, అరెస్టులతో హీరోయిజంగా చూపించుకోవడానికి సీఎం జగన్ పడరాని పాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. కోట్లాది మంది యువత భవితను దృష్టిలో పెట్టుకుని ప్రారంభించిన ఒక మహత్తర ప్రాజెక్టును ఇలా కక్షసాధింపులకు వాడుకోవడమే అతిపెద్ద దుర్మార్గం అని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్ మద్దతు ప్రకటనతో సగం మంది నోళ్లు మూతపడ్డాయని.. చంద్రబాబు అరెస్టు తర్వాత మిగిలిన నాయకుల నోళ్లు కూడా పెగలడం లేదన్నారు. తెదేపా, జనసేన కలయికతో ఏకపక్ష ఎన్నికలు జరగబోతున్నాయని అభిప్రాయపడ్డారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ.. అయనకు మద్దతు తెలుపుతూ చిలకలూరిపేటలో తెదేపా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 26వ రోజు కొనసాగాయి. ఆదివారం ఐటీడీపీ కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి, అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. తెదేపా దీక్షలకు జనసేన నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.



## రాష్ట్రంలో నిరసన చేయడానికి కూడా హక్కు లేదా: భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ చైతన్యరథం: రాష్ట్రంలో నిరసన చేయడానికి కూడా హక్కు లేదా అని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు బనాయించి.. అయనను జైలుకు పంపించి నేటికి 29రోజులు అయిందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన భూమా అఖిలప్రియ భర్త భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం సాయంత్రం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నివాసం నుండి ర్యాలీ టీబి రోడ్డు, పాత బస్టాండు, మెయిన్ బజార్ , తాసిల్దార్ కార్యాలయం వరకు సాగింది అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏపీలో నిరసన కూడా తెలియజేయడానికి హక్కు లేదని అలాగే వినతిపత్రం కూడా ఇవ్వకూడదని పోలీసులు హుకుం జారీ చేశారని, రాష్ట్రంలో ఎక్కడ కూడా మాట్లాడితే చాలు ప్రతిపక్షాల నాయకులను కార్యకర్తలను అనగదొక్కేస్తున్నారన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కిల్ స్కాంపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, మంత్రులు ఒక్కొక్కరు ఒక విధంగా ఒక విధంగా అంటున్నారని.. 300 కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఒకరు అంటే, మరొకరు 30కోట్ల రూపాయలు అంటున్నారని, కోర్టులో 27 కోట్ల రూపాయలు స్కామ్ జరిగినట్లు చూపడం చూస్తుంటే వారిలో వారికి ఏమాత్రం స్పష్టత లేదని తెలుస్తున్నదని విమర్శించారు.

# తాడేపల్లి ఆశావర్కర్ కృపమ్మ కుటుంబానికి నారా లోకేష్ రూ. 2 లక్షల ఆర్థిక సహాయం



తాడేపల్లి, చైతన్యరథం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన రేపూడి కృపమ్మ కుటుంబానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం నాడు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి కృపమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ నారా లోకేష్ బాధలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటున్నారని తెలిపారు. ఆశావర్కర్లు దేవుళ్ళతో సమానమన్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకపోయిన అధిక పని ఒత్తిడి కారణంగానే కృపమ్మ మృతి చెందారని తెలిపారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం తన ప్రచార ఆర్భాటం కోసం ఆశా వర్కర్ల ప్రాణాలతో చెలగాట మాడుతోందన్నారు. సరైన ట్రైనింగ్ ఇవ్వకుండా ఆశావర్కర్లను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అరకొర జీతాలు ఇస్తూ ఆశావర్కర్లకు నవరత్నాలు ఆపేశారని విమర్శించారు. కృపమ్మ కుటుంబ సభ్యులకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య సురక్ష పేరుతో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న బీపీ, షుగర్ మందులే ఇస్తున్నారని అనురాధ విమర్శించారు.

## బాబు కోసం జలదీక్ష చేపట్టిన టీడీపీ నేతలు



అద్దంకి చైతన్యరథం: చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో మణికేశ్వరం గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు గుండ్లకమ్మ నదిలో అర్థ నగ్నంగా జలదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బాబు కోసం మేము సైతం అంటూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. బాబు ఆరోగ్యంగా ఉండి క్షేమంగా బయటకు రావాలని గంగమ్మ తల్లికి టెంకాయలు కొట్టి, చీర, జాకెట్టు నీటిలో వదిలి ప్రత్యేక పూజలు చేశారు.


## చంద్రబాబు అక్రమ అరెస్టు దుర్మార్గపు చర్య

**- టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి**



బుచ్చిరెడ్డిపాలెం చైతన్యరథం: సైకో పాలనకు చరమగీతం పాడుదాం తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన నాయకుడు చంద్రబాబు అని, ఎలాంటి ఆధారాలు లేకుండా అతనిని అక్రమ అరెస్టు చేయించి జైల్లో పెట్టడం దుర్మార్గపు చర్య అని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన బుచ్చిరెడ్డిపాలెం టీడీపీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలోపాల్గొన్నారు. అనంతరం దినేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ అరెస్టులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసిన ఘనత, స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు అని పేర్కొన్నారు. 'మచ్చలేని నాయకులకు మరకలు 'అంటించడం వైసిపి సిద్ధాంతం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పనిచేసిన నాయకుడు చంద్రబాబు అని అలాంటి నాయకుడిని అక్రమ అరెస్టుల పేరుతో జైలుకు పంపడం మంచి పద్ధతి కాదన్నారు. సైకో పరిపాలనకు చరమగీతం పాడాలంటూ ఆయన కార్యకర్తలను కోరారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ దుర్మార్గపు చర్య అన్నారు.

# వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్షాల్ని లేకుండా చేయాలని కుట్ర చేస్తోంది



- చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు ఆ కుట్రలో భాగమే
- కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు
- ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఆన్లైన్‌లో చర్చాగోష్టిలో వక్తలు

అమరావతి చైతన్యరథం: రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్షపార్టీల్ని లేకుండా చేసే కుట్ర చేస్తోందని, అందుకే ప్రతిపక్షనేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు అన్నారు. ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్ లో కుట్రపూరిత దిగజారుడు రాజకీయాలు" అనే అంశంపై ఆదివారం నాడు ఆన్లైన్‌లో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు.

ప్రొ.వై.నరసింహారావు (రిటైర్డ్ ప్రొఫెసర్ నాగార్జున యూనివర్సిటీ) మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతోపాటు ప్రతిపక్షం కూడా ముఖ్యమే. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని బలహీన పరిచే రాజకీయ కుట్ర చేస్తోంది. గతంలో బీహార్ మాఫియా గ్యాంగ్, రాయలసీ ఫ్యాక్షనిజం గురించి విన్నాం. నేడు అదే రీతిలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. తమ తప్పుల్ని ప్రశ్నించకూడదు అన్న రీతిలో వ్యవహరిస్తోంది. ప్రశ్నించిన విలేకరులపై, ప్రజలపై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం? ఇలా అయితే ప్రజాస్వామ్య మనుగడ పరిస్థితి ఏంటి ప్రజలు ఆలోచించాలి. రాజకీయ కుట్రలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మానసికంగా కృంగ దీయాలని ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే నైపుణ్యవంతమైన యువత ఉండాలనే చంద్రబాబు నాయుడు నాడు స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా కేవలం 10 శాతం మాత్రమే, మిగిలిన 90 శాతం వాటా సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు భరిస్తాయి. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి దొరికింది. దీని ద్వారా చంద్రబాబు నాయుడికి మంచి పేరొస్తుందన్న కుట్రతోనే స్కిల్ డెలవప్ మెంట్‌పై బురద చల్లి అక్రమ కేసులు పెట్టారు. దీని వల్ల పేద విద్యార్థులు, యువత తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

నరసింహులు(రాయలసీమ వర్సిటీ మాజీ వీసీ) మాట్లాడుతూ.. యువతలో నైపుణ్యం పెంపొందించేందుకే చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ తీసుకొచ్చారు. దీని ద్వారా 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గొప్ప విజన్ ఉన్న నేత. అక్రమ కేసులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

ప్రొ. కె చిన్నయసూరి గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ మాట్లాడుతూ.. భారతదేశంలో కొంతకాలంగా పార్టీలకతీతంగా అపసవ్యపు రాజకీయ సంస్కృతి పెరుగుతోంది. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండు మూల స్తంభాలు. అధికారంలో ఉన్న పార్టీ పౌరుల మీడియా స్వేచ్ఛను హరిస్తోంది. ప్రతిపక్షాలపై దాడులు, అక్రమ కేసులతో కోలుకోలేని విధంగా చేయటం దిగజారుడు రాజకీయాలు. ఇది ప్రపంచ వ్యాప్తంగా బలపడుతున్న రుగ్మత. ఇది ఏపీలో కూడా గత కొంతకాలం నుంచి కన్పిస్తోంది.

ప్రొ.హరిబాబు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో కులం, మతం పేరుతో ఓటు బ్యాంక్ తయారు చేసుకుంటున్నారు. దీనిపై ప్రజల్ని చైతన్యవంతం చేయాలి. విద్యార్థులు, యువత వాళ్ల జీవితాల్ని ప్రభావితం చేసే అంశాల్నిపై కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారు. విద్యార్థి, యువతలో చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. అందుకోసం యాక్షన్ ప్లాన్ రూపొందించాలి.

డా. కె. హరి ప్రకాశ్ (మాజీ ప్రొఫెసర్, ఆంధ్రా యూనివర్సిటీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోంది. ఇలాంటి విధానాల్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే. ప్రజా పక్షాల్ని అణిచేవేసే కుట్ర ప్రజాస్వామ్యానికి హానికరం.

డా. ఐ.సందీప్ అసిస్టెంట్ ప్రొఫెసర్, సెంట్రల్ యూనివర్సిటీ కర్ణాటక మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కావాలనే స్కిల్ డెవలప్ మెంట్ కేసును తెరపైకి తెచ్చారు.స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ద్వారా ఏం చేశారో ఎంతమందికి శిక్షణ ఇచ్చారో అన్ని కళ్ల ముందు కన్పిస్తున్నాయి. ఒక ప్రభుత్వం చేసిన పాలసీల్లో మరో ప్రభుత్వం తప్పులు వెతికితే పాలసీలు చేయగలమా? ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాలసీలు మారితే పరిస్థితి ఏంటి? అమరావతి రాజధాని, పెట్టుబడులు వంటి అంశాల్లో ఈ వైఖరి చూశాం. సిమెన్స్ ప్రాజెక్టు ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తే....మరో కంపెనీ ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకొస్తుందా? ఇందులో కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా ఇన్వాల్వ్ అవ్వాల్సిన అవసరం ఉంది. ఇలా అయితే రాష్ట్ర యువత భవిత పరిస్థితి ఏంటి? దీనిపై ఇంకా చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

ఈ సమావేశంలో ఇంకా పలువురు ప్రొఫెసర్లు మాట్లాడుతూ.. కొంతమంది అధికారులు తప్పుడు నివేదికలతో కోర్టుల్ని సైతం తప్పు దారి పట్టిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుని జైలులో నిర్బంధించటం ఆక్షేపణీయం. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించటమే. దీని వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోతారు. ప్రభుత్వం వ్యవస్థలన్నిటిని మ్యానేజ్ చేస్తోంది. మాజీ ముఖ్యమంత్రిని తప్పుడు కేసులతో వేధించటం సరికాదు. ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు, ప్రజలంతా దీన్ని ఖండించాలి. ప్రజాస్వామ్య పరిపరక్షణకు ప్రజలంతా పాటుపడాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ప్రభుత్వ తప్పుల్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఫోరం ఫర్ డెవల్మెంట్ ఆధ్వర్యంలో గవర్నర్‌కి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయాలని అన్నారు.

# కుల గణనపై సిఎం జగన్‌రెడ్డి తీరు బీసీలకు తీరని ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

పెత్తందార్ల కోసమే వైసీపీ పనిచేస్తోందన్నారు. బీసీ సబ్ ప్లాన్ ను తీసుకొచ్చి 139 కులాలకు టీడీపీ సమన్యాయం చేస్తే జగన్మోహన్ రెడ్డి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తూ పెత్తందారులకు కాపలాదారుడిగా మారాడన్నారు. బీసీల అభ్యున్నతి కోసం మురళీధర్ రావు కమిషన్ ను ఏర్పాటు చేయడంతోపాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, చేతి వృత్తిదారులకు ప్రోత్సాహం, బీసీలకు సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, బీసీ స్టడీ సర్కిళ్లు, బీసీలకు విదేశీ విద్య, ఆదరణ వంటి పథకాలకు శ్రీకారం చుట్టింది టీడీపీనేనని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీ జన గణన చేపట్టి బీసీల అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.

Andhra Pradesh State FiberNet Ltd.

# ఫైబర్‌పై ఖర్చు రూ.280 కోట్లు... ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.900 కోట్లు నిజం... అవినీతి అబద్ధం

- రూ.5,598 కోట్లు ఖర్చుకాగల ఫైబర్‌నెట్ ప్రాజెక్టును వినూత్న ఆలోచన, కఠోర శ్రమతో రూ.280 కోట్లతోనే పూర్తి - కేంద్ర ప్రభుత్వ ప్రశంస.
- 10 లక్షల గృహాలు - 9 వేల వ్యాపార సంస్థలు - 3 వేల స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, నేటి గ్రామ, వార్డు సచివాలయాల వరకు ఫైబర్‌నెట్ కనెక్షన్‌లు ఇవ్వడం ఒక రికార్డు
- నెలకు రూ.149లకే ఇంటికి ఇంటర్‌నెట్, ఫోన్, టీవీ ఛానళ్ల సౌకర్యం కల్పించడమైనది.
- దావోస్ నుంచి ఉత్తరాంధ్ర ఏజెన్సీ గిరిజన గ్రామానికి ఫైబర్‌నెట్ ప్రారంభించిన చంద్రబాబు
- ఏపీ ఫైబర్‌నెట్ విధానాన్ని అనుసరించమని ఇతర రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ సూచనలు
- విజయవంతమై, ప్రజలకు మేలు చేసిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుపై నిందలు వేయడం రాజకీయ కుట్ర కాదా?
- తన దోపిడీని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం.

# ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టు - వాస్తవాలు

## ఫైబర్‌నెట్‌పై జగన్‌రెడ్డి ముఠా అబద్ధపు ఆరోపణలు

1. నాసిరకం మెటీరియల్ వేసి వందల కోట్లు అవినీతి చేసారనే జగన్‌రెడ్డి ముఠా ఆరోపణలు పచ్చి అబద్ధం. జాండీస్ రోగికి లోకమంతా పచ్చగా కనిపించినట్టే రూ.3 లక్షల కోట్లకు పైగా లూటీ చేసిన జగన్‌రెడ్డికి ఊరివారందరు అవినీతిపరులుగానే కనిపిస్తారు.

2. టెండర్ నిబంధనల ప్రకారం సిస్కో/ఆల్టీస్ (ఇటలీ ప్రభుత్వ సంస్థ) పరికరాలు రూ.117 కోట్ల మేరకు వినియోగించారు. వీటిపై ఈరోజు వరకు ఏ రిమార్క్ లేదు. అలాగే స్టెరిలైట్, హెచ్‌యఫ్‌సీయల్ లాంటి సంస్థల నుండి కోర్ ఫైబర్ ఆప్టికల్‌ను రూ.70 కోట్ల ఖర్చుతో 24 వేల కి.మీ. వేయడం జరిగింది. మరో రూ.90 కోట్ల ఖర్చుతో 2,455 విద్యుత్ సబ్‌స్టేషన్లలో పీఓపి కేంద్రాలు, 670 మండలాల్లో కనెక్టివిటీ సెంటర్లు, 5,400 గ్రామాలకు కనెక్షన్లు, 13 జిల్లా కేంద్రాలలో టెక్నాలజీ సెంటర్లు, విశాఖలో ఆధునిక సాంకేతిక నెట్‌వర్క్ ఆపరేటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడమైంది. రూ.117 కోట్లు+70 కోట్లు+90 కోట్లు+ ఇతరత్రా రూ.3 కోట్లు = రూ.280 కోట్లు ఖర్చు కళ్ళ ముందే కనపడుతుంటే వందల కోట్లు అవినీతి అనే ఆరోపణలు జగన్‌రెడ్డి ముఠా చేసే రాజకీయ కుట్ర కాక మరేమిటి?

3. కావాల్సిన వారికి కాంట్రాక్టులు ఇచ్చి లబ్ది చేకూర్చారు అనేది మరో అబద్ధం. మద్రాసుకు చెందిన జెమిని కమ్యూనికేషన్స్ సంస్థకు ప్రాజక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీ రూ.5 కోట్ల విలువగల కాంట్రాక్టు వచ్చింది. వీరు సిబ్బందిని సప్లయ్ చేయడానికి రూ.3.65 కోట్లతో కనుమూరి కోటేశ్వరరావుకు సబ్‌కాంట్రాక్టు ఇచ్చారు. వారికి వచ్చిన మార్జిన్‌పై పన్ను కూడా చెల్లించారు. జెమినీ, కోటేశ్వరరావుగార్లను అరెస్టు చేసి చంద్రబాబు గారి పేరు చెప్పమని సీఐడి వారు బెదిరించారు. అరెస్టు చేయబడ్డ వీరికి కోర్టు ఉపశమనం కల్పించింది. బంధువులకు, బినామీలకు ఇసుక, మద్యం, విద్యుత్‌లో వేలకోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టింది జగన్‌రెడ్డే గానీ చంద్రబాబు కాదు.

4. హరిప్రసాద్ కుటుంబసభ్యుల ఖాతాలకు పెద్ద ఎత్తున పోయిన నిధులు అంతిమంగా చంద్రబాబుకు చేరాయనేదాన్ని నిర్ధారణ చేయడానికి ఆయన్ని జైలులో వుంచి విచారణ చేయాలనేది కూడా రాజకీయ కుట్ర. కోటేశ్వరరావు, హరిప్రసాద్ మధ్య ఇచ్చిపుచ్చుకునే స్నేహసంబంధాలున్నవి. హరిప్రసాద్ కుమార్తె విదేశీ చదువుకు వగైరాలకు కోటేశ్వరరావు నుంచి కోటానుకోట్లు కాదు కేవలం రూ.70 లక్షలు అప్పు తీసుకున్నారు. దీన్ని బోడిగుండుకు మోకాలుకు ముడేసినట్లు చంద్రబాబుకు అంటగట్టి ఆయనను జైలులోనే వుంచి విచారణ చేయాలనే సీఐడి వాదన జగన్‌రెడ్డి కుట్ర కాదా?

5. 524 కి.మీ. 24 ఎఫ్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వైర్లు పీకమని ఫైబర్‌నెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అంజయ్య తన క్రింది అధికారి రాజేష్‌రాయ్‌కు 25.11.2019న ఈ-మెయిల్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. 26.09.2023న మంత్రి అమర్‌నాథ్ అసెంబ్లీలో ప్రజంటేషన్ ఇస్తూ 24ఎఫ్ ఫైబర్ కేబుల్ వేయాల్సిన చోట వేయకుండా గోల్‌మాల్ చేశారని అసెంబ్లీని తప్పుదోవ పట్టించారు. ఇది రాజకీయ కుట్ర కాదా?

6. సీఐడి ఆరోపణలు, జగన్‌రెడ్డి ముఠా ఇతర వాదనలన్నీ ఇలాంటి అబద్ధాలే.

# ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టు - వాస్తవాలు


AP Fiber
24. Januar 2018

## ... జాజివలసా 'హలో' అంది

దావోస్ నుంచి గిరిజన గ్రామానికి ఫైబర్‌నెట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

## *Dream come true for Chaparai habitants*

OUR BUREAU

CM LIKELY TO INTERACT WITH TRIBALS TODAY

**Kakinada:** District Collector Karthikeya Mishra on Tuesday launched the video conferencing facility for the tribals living in Chaparai Agency of Boddagandi village in Y Ramavaram mandal in East Godavaridistrict.

It may be recalled that this Agency hit the headlines in June 2017 when it was reported that some people died due to lack proper communication facilities for extending medical care. After this incident, the district administration immediately responded and took remedial measures.

At the instance of Chief Minister N Chandrababu Naidu, the District Collector took this issue as a challenge and provided com-

ing on the occasion, the Collector said that earlier, many of these tribal habitations were not having a road or communication connectivity. But now, with the effort of the state government, communication facilities were provided as the AP Fibre Grid has established its hub at Maredumilli, he added.

Furthermore, the Collector said that from Maredumilli, this facility was extended to Chaparai, Banda and Jajivalasa habitations.

this revolutionary leap, it woul help the tribals to communica in case of emergency and it is al possible to monitor staff duti and to conduct digital clas rooms.

Mishra said that all the hous holds in the village were provid with water taps, a local ration d pot and an Anganwadi centre. H said that this facility would be e tended to other 50 to 60 villag in a phased manner in the con ing days.



ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టు - వాస్తవాలు

HOME / NEWS / CITIES / VIJAYAWADA

## State's fibre grid project draws applause

May 16, 2016 12:00 am | Updated 07:11 am IST - VIJAYAWADA:

STAFF REPORTER

In a major boost to the efforts of Andhra Pradesh to provide 100 Mbps Internet connections to all households, the Ministry of Communications and Information Technology (MoCIT) has appreciated the A.P. Fibre Grid Project and suggested that other States could follow the A.P. model for taking Internet to every nook and corner of the country.

In a letter to Chief Secretaries and IT Secretaries of States recently, MoCIT Secretary J.S. Deepak stated that Phase-II of National Optical Fibre Network (NOFN) project would involve the laying of Optical Fibre Cables (OFC) over electricity poles and participation of States was important.



iPhone 15 Available Now
*T&C Apply.

thehindu.com

9:10

bl. SUBSCRIBE



JS Deepak, Secretary, Department of Telecommunications, andSanjay Singh, Chairman and Managing Director of BharatBroadband Net Ltd, addressing the media in Visakhapatnam, onWednesday CV SUBRAHMANYAM

The Andhra Pradesh government is setting an example to other States by taking the OFC network to the villages aggressively and providing the high-speed broadband services to usher in digital India, according to JS Deepak, Secretary in the Union Ministry of Telecom.

He was speaking to the media here on Wednesday after visiting some of t project sites along with Sanjay Sing

A new leader in application performance management - IBM Instana. Learn More IBM

thehindubusinessline.com

ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టు – వాస్తవాలు

# Centre asks states to follow Andhra Pradesh plan for BharatNet project

PTI - Last Updated: May 17, 2016, 04:02 PM IST

SHARE FONTSIZE SAVE PRINT COMMENT

**Synopsis**
The progress of the project implementation has slowed down due to the inability of the company to procure optical network termination equipment in time.




VIJAYWADA: The Centre has asked states to follow the Andhra Pradesh model in laying optic fibre cable lines over electric poles to complete the BharatNet project, touted as the 'backbone for Digital India', by December 2018.

BharatNet, called the National Optical Fibre Network (OFC), is aimed at providing 100 Mbps broadband connectivity to more than 2.50 lakh gram panchayats across the country.

**Layoff Tracker** tech

| Company Name | Layoffs |
| --- | --- |
| Byju's | 3,500 |
| Unacademy | 1,350 |
| Vedantu | 1,100 |
| Cars24 | 600 |
| Oyo | 600 |
| Udaan | 530 |
| Mohalla Tech | 500 |

**Amazon Top Deals** powered by amazon.in

IFB 30 L Convection Microwave Oven... ₹14,290 ₹18,990 25% OFF

Philips Ac1215/20 Air Purifier, Long Hep... ₹10,299 ₹12,995 21% OFF

## ఆరోపణలు - వాస్తవాలు

### ఆరోపణ-1 :

☞ **టెరాసాఫ్ట్ సంస్థకు ఉన్న 11 అర్హత పత్రాలలో సిగ్నమ్ డిజిటల్ సిస్టమ్ వారిది ఫోర్జరీ చేశారు.**

**వాస్తవం :** ఈ ఫిర్యాదుపై సిగ్నమ్ సంస్థ యజమాని గౌరీ శంకర్ తానే సర్టిఫికేట్ ఇచ్చానని మెయిల్ ద్వారా సమాధానం ఇచ్చారు.

- కానీ ప్రభుత్వం మారాక ఆయన సీఐడి వారికి అది ఫోర్జరీ అని చెప్పారు. దీనికి ప్రతిఫలంగా ఆయనకు ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదవి ఇచ్చారు. ఆ ఆర్డరుపై సీయం జగన్ గారే సంతకం చేశారు.
- తరువాత ఆర్‌టిఐ ద్వారా కొందరు బయటపెట్టినది ఏమనగా గౌరీశంకర్ ఇంటర్మీడియేట్ మాత్రమే చదివారు. ఆయన డిగ్రీ సర్టిఫికేట్ దొంగది. అలాంటి కోర్సు ఆ యూనివర్సిటీలో లేదు. ఆయనను తొలగించి మెయిన్‌టెనెన్స్ కాంట్రాక్టులు ఇచ్చి నిశ్శబ్దం పాటించమని కోరారు.

**ఆరోపణ-2**

☞ **టెరాసాఫ్ట్ కన్సార్టియంలోని మూడు సంస్థలలో ఒకటి కంపెనీల చట్టం క్రింద నమోదు కాలేదు.**

**వాస్తవం :** ఈ విషయంపై టెండరు ఎవాల్యుయేషన్ కమిటీ వారు లీగల్ సలహా తీసుకున్నారు. న్యాయశాఖ అభిప్రాయం కూడా తీసుకుని కమిటీలో ఆమోదించారు. దీనిని హై పవర్ కమిటీవారు కూడా ఆమోదించారు.

**ఆరోపణ-3**

☞ **టెరాసాఫ్ట్ సంస్థను సివిల్ సప్లయ్ కార్పొరేషన్ వారు బ్లాక్‌లిస్టు చేశారు.**

**వాస్తవం :** టెండరు దాఖలు చేసే రోజుకు ఆ సంస్థ బ్లాక్ లిస్టులో లేదు. గతంలో ఈ–పాస్ మెషిన్లు ఆలస్యంగా సరఫరా చేశారని బ్లాక్‌లిస్ట్ చేసిన అధికారే మళ్లీ సరఫరా చేసిన తరువాత కోర్టు తీర్పుల ఆధారంగా బ్లాక్ లిస్టు నుండి తొలగించారు. తాత్కాలికంగా సేవల లోపం ఉంటే శాశ్వతంగా బ్లాక్‌లిస్టు చేయడం సరికాదని ఆయనే ఫైలులో వ్రాసి తొలగించారు.

**ఆరోపణ-4**

☞ **టెండరు ఆఖరి తేదీని వారం రోజులపాటు కావాలని పొడిగించారు.**

**వాస్తవం :** కొత్త రకం ప్రాజెక్టు కావడం వలన నాలుగు ముందస్తు మీటింగ్‌లు నిర్వహించి పోటీదారులకు సంస్థ వివరాలు చెప్పింది. ఇంకా రెండు రోజుల గడువు ఉండగా ఒక్క టెండరు కూడా రాలేదు. అందరి అభ్యర్థన మేరకు వారం రోజులు పొడిగించారు.

**ఆరోపణ-5**

☞ **హరిప్రసాద్ అనే టెక్నికల్ నిపుణుడుని టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీలో నియమించారు. ఆయనపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.**

**వాస్తవం :** హరిప్రసాద్ ఈవీయం మెషీన్లను ఎవరైనా ప్రభావితం చేయవచ్చని మీడియా ముందు ఒక ప్రదర్శన ఇచ్చారు. దానిపై ఉన్న కేసు అది. ఆయనకు ఒక సాంకేతిక నిపుణుడిగా టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీలో ఏడుగురిలో ఒకరిగా నియమించారు. ఆయనకు విధానం నిర్ణయం తీసుకునే హక్కు లేదు.

**ఆరోపణ-6**

హరిప్రసాద్‌గారు మరియు టెరాసాఫ్ట్ సంస్థలో ఒక డైరెక్టరు గతంలో ఒక సంస్థలో కలిసి పనిచేశారు.

**వాస్తవం :** సాంకేతిక నిపుణుడిగా అనేక సంస్థలలో నిపుణులు సేవలు అందిస్తారు. టెరాక్లౌడ్ సొల్యూషన్ సంస్థ 2010లో రిజిస్టరు అయిన వ్యాపారం ఏమీ చేయని సంస్థ. టెండర్లు ఎవాల్యుయేషన్ కమిటీలో చేరే నాటికి ఆ కంపెనీలో డైరెక్టరుగా ఆయన లేరు.

**ఆరోపణ-7**

☞ **నాసిరకం మెటీరియల్ సరఫరా చేసి వందల కోట్లు అవినీతి చేశారు.**

**వాస్తవం :** టెండరులో నిర్దేశించిన విధంగా సిస్కో / అల్టిస్ (ఇటలీ ప్రభుత్వ సంస్థ) వారి పరికరాలు సుమారు రూ.117 కోట్ల మేరకు మాత్రమే సరఫరా చేశారు. వాటిపై ఈరోజు వరకు ఏ విధమైన ఆరోపణ లేదు. అలాగే స్టెరిలైట్, HFCL లాంటి సంస్థల నుండి 24 కోర్ ఫైబర్ ఆప్టికల్‌ను సుమారు రూ.70 కోట్లు ఖర్చుతో 24 వేల కి.మీ. వేశారు. అలాగే రూ.90 కోట్ల ఖర్చుతో 2,455 పీఓపీ కేంద్రాలు, 670 మండల కనెక్టివిటీ సెంటర్లు, 13 జిల్లా కేంద్రాలు, విశాఖపట్నంలో నెట్‌వర్క్ కనెక్టివిటీ కేంద్రాలు నెలకొల్పారు. మొత్తం ప్రాజెక్టు విలువ రూ.321 కోట్లు. దానిని మళ్లీ బేరమాడి రూ.291 కోట్లకు తగ్గించారు. చివరకు ఖర్చు చేసింది రూ.280 కోట్లు మాత్రమే... ఇంకా వందల కోట్లు అవినీతి ఎక్కడ? ఎలా?

## ఆరోపణ-8

☞ **కావలసిన వారికి కాంట్రాక్టులు ఇచ్చి లబ్ధి చేకూర్చారు.**

**వాస్తవం :** సీఐడి వారు రెండు సంస్థలను విపరీతంగా వేధించి అరెస్టులు చేశారు. ఒకటి ఫాస్టైన్ సంస్థ. రూ.117 కోట్ల సిస్కో/ఆల్టీస్ పరికరాల సరఫరా చెల్లింపులు బ్యాంకు విస్కో ఎకౌంట్ ద్వారా జరిపి 2% సర్వీస్ ఛార్జీలుఅనగా రూ.2.34 కోట్లు సంపాదించింది. తమను సీఐడి వారు వేధించి ఏపీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ద్వారా చంద్రబాబుగారి పేరు చెప్పమని ఒత్తిడి చేస్తున్నారని వారు హైకోర్టులో కేసు వేశారు.

- అలాగే నెట్ ఆప్స్ అనే సంస్థ కోటేశ్వరరావుగారిది. మద్రాసుకు చెందిన జెమినీ కమ్యూనికేషన్స్ వారు రూ.5 కోట్లకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీగా కాంట్రాక్టు తీసుకుని దానికి కావలసిన మనుషులను సప్లయ్ చేయడానికి రూ.3.65 కోట్ల వర్క్ నెట్ ఆప్స్కు ఇచ్చింది. దానిపై వచ్చిన లాభం రూ.65 లక్షలపై కోటేశ్వరరావుగారు పన్ను చెల్లించారు. జెమినీ వారిని, కోటేశ్వరరావుగార్లను అరెస్టు చేసి చంద్రబాబుగారి పేరు చెప్పమన్నారు. జెమినీ వారు, కోటేశ్వరరావుగారు బెయిల్ తెచ్చుకున్నారు.

## ఆరోపణ-9

☞ **అధికారులు ఒత్తిళ్ళకు తలొగ్గి నిధుల దోపిడీకి అవకాశమిచ్చారు.**

**వాస్తవం :** అప్పటి ఇన్‌క్యాప్ ఎండీని అరెస్టు చేశారు. కోర్టు రికార్డు పరిశీలించి బెయిల్ ఇచ్చింది. హరిప్రసాద్ కోర్టు యాంటిసిపేటరీ బెయిల్‌పై ఉన్నారు. మరికొందరిని అరెస్టు పేరుతో భయపెట్టి సీఐడి వారు వ్రాసిన కాగితాలపై సంతకాలు పెట్టించుకున్నారు.

## ఆరోపణ-10

☞ **హరిప్రసాద్ కుటుంబ సభ్యుల ఖాతాలకు పెద్ద ఎత్తున నిధులు వెళ్ళాయి. ఇవి అంతిమంగా చంద్రబాబుగారికి చేరాయని నిర్ధారణ చేయడానికి ఆయనను జైలులో ఉంచి విచారణ చేయాలి.**


**వాస్తవం :** మానవ వనరులను జెమినీ సంస్థకు కమిషన్ కోసం సరఫరా చేసిన కనుమూరు కోటేశ్వరరావుగారికి, హరిప్రసాద్ గారికి గతంనుండీ స్నేహ సంబంధాలు ఉన్నాయి. నెట్‌ఆప్స్ నుండి హరిప్రసాద్‌గారి అమ్మాయి విదేశీ చదువుకు రూ.70 లక్షల అప్పు మరియు హరిప్రసాద్ గారి భార్యకు అపార్ట్‌మెంటు కొనుగోలుకు అడ్వాన్సు కోసం రూ.40 లక్షలు అప్పుగా ఇచ్చారు. రూ.70 లక్షలు మాత్రమే... కోట్లు కాదు. ఈ విషయంపై మరింత విచారణ చేయడానికి చంద్రబాబుగారిని జైలులోనే కొనసాగించాలని సీఐడి వారి వాదన. ఇంతకంటే కట్టుకథలు ఏముంటాయి?

## ఆరోపణ-11

☞ **సీనియర్ అధికారి అజయ్‌జైన్ ఐఏయస్‌గారు ముఖ్యమంత్రిగారు లోపాలను గురించి చెప్పినా పట్టించుకోలేదని, ఆయన చెప్పినట్లుగా సంతకం చేశానని చెప్పారు. రవికుమార్‌గారు సీయం ఆఫీసు నుండి ఒత్తిడి వచ్చిందని చెప్పారు.**

**వాస్తవం :** రాష్ట్రంలో అధికారులు ఏ పరిస్థితులలో పనిచేయవలసి వచ్చిందో అర్థం అవుతుంది. ఒక సీనియర్ అధికారిని భయపెట్టి అలా సంతకాలు పెట్టించారంటే మిగిలిన వారి పరిస్థితి ఏమిటి?

- సంతకం పెట్టిన వారికి, బలవంతంగా పెట్టించిన వారికీ ఈ స్టేట్‌మెంట్లు కోర్టులో చెల్లవని తెలుసు. నిబంధనల ప్రకారం అధికారి తనకు తెలిసిన లోపాలు ఫైలుపై వ్రాయాలి. అలాగే మంత్రులు ఇచ్చే మౌఖిక ఆదేశాలు నిజమైతే వాటిని ఫైలుపై రాసి ఆ మంత్రిగారి సంతకం తీసుకోవాలి. అపుడే ఆ మాటలకు విలువ ఉంటుంది. అజయ్‌జైన్ ఐఏయస్‌గారు ఎపుడూ ఆ ఫైల్ మీద ఏమీ వ్రాయలేదు. అది బలవంతపు సంతకం అని మేము నమ్ముతున్నాము. కోర్టులు వీటిని అంగీకరించవు. రవికుమార్ గారికి బ్లాక్‌లిస్టులో ఉన్న టెరాసాఫ్ట్ తొలగించమని సాయిప్రసాద్ ఐఏయస్ గారు ఫోన్ చేశారని సంతకం పెట్టించారు. మరి ఆయన సాయిప్రసాద్ గారికి ఫైలు పంపి సంతకం తీసుకున్నారా? కోర్టు తీర్పుల మేరకు బ్లాక్‌లిస్ట్ నుండి తొలగించామని ఏపీటీయస్ ఎండీగారు ఫైలులో రాశారు.


నిజాయితీకి సంకెళ్లా ?
30 రోజులు ..
THINK
TANK